## 398 రేపటిని గూర్చి చింతింపకుము

రా – నాధనామక్రియ తా–అట

జీవమా చింతించకుండు – నిన్నుఁ – గావ వచ్చిన యేసు కరుణా మయుండు = జీవమా చింతించి – క్షితి మూరె డైన నీ – జీవము కున్నతిఁ జేసెదవా – కావున నీ చింతా – క్రాంతము వెడలించు – దేవుఁ డెహోవ నీ –దిక్కని నమ్మి ॥జీవమా॥

1. గగన వీధిని బోవు – ఖగములు దున్నునా – తెగఁగోసి కొట్లలో – దాఁ చునొకో = యగణిత పక్షుల – కాహార మియ్యంగ – బెగడెద వెందుకు – పెంచు ని న్నత డు ॥జీవమా॥
2. పక్షి వృక్షాదుల – పై నింత ప్రేమతో – భక్షణ లిచ్చుచుఁ – బాలింపఁగా = నక్షరములకంటె – హెచ్చుగ నన్నెంచి – యక్షయముగ నేలు – నల్పవిశ్వాసి ॥జీవమా॥
3. మిశ్రాయీం బాధల – మేరల దొలఁగించి – యిశ్రాయేలుకు – మన్నా – నియ్యలేదా = యాశ్రయమై నీదు – హస్తము విడువక – నీ శ్రమలను బాపి – నిన్నేలునతడు ॥జీవమా॥

– మిక్కిలి సమూయేలు

## 399 క్రైస్తవాదరణ

రా – ముఖారి తా–త్రిపుట

భయము నొందకుము – క్రైస్తవ సహోదర యింక – భయము నొంద కుము = భయము నొందకుము హృ – దయ వాసుఁడగు క్రీస్తు – దయ నీ తలఁపు లెల్ల – రయముగ నెరవేర్చు ॥భయము॥

1. దీవింపఁబడెదు – జగమున కిరుకౌ – త్రోవ జను నపుడు = భావ జ్ఞానము వీడ – భయపుఁ జీఁకటి గూడుఁ – గావున మది యేసు – భావింప గతి జేర్చు ॥భయము॥
2. నీ యాత్మఁ జూచి – కయ్యము జేయ – డాయు పిశాచి = యా యుద్ధమున బ్రత్య – య మ్మనెదు డాల్బట్ట – నా యెడఁ గ్రీస్తు స– హాయుఁడై గెల్పించు ॥భయము॥

[1]దూతలు (నశింపనివి)



3. జగము నిన్నట్టి – వెన్కకు నీడ్చి– పగఁ దీరఁ గట్టి = యెగతాళి గావించు – టెఱింగి క్రీస్తుని పిల్వఁ – డగఁబట్టు మపుడు నీ – పగ మాన్పి విడిపించు ॥భయము॥
4. కలుష జాలంబు – మాయా కీట – కముల జాలంబు = గల బావి నీ యాత్మ – గలియకుండఁగ యేసుఁ – దలఁచు మప్పుడు నిం జే – తంబట్టి కాపాడు ॥భయము॥
5. శ్రమ దండనముల – శిశు శిక్షించు – జనకు విధముల = సమకూర్చు నీ దేవుఁ – డమిత ప్రేమను గాంచి – యమలమౌ మతి నోర్చు – మపుడు మేలిడు నీకు ॥భయము॥
6. కన నీదు చటుల – దుఃఖాదు లె – ట్లను వీడు నటులఁ = గొన దినమున న్యాయ – మును దీర్పఁగాఁ క్రీస్తు – చను దెంచి నిత్య జీ –వన కిరీటము నిచ్చు ॥భయము॥

–విలియం డానన్

## 400 క్రైస్తవుల నిర్భయము

రా – ముఖారి (చాయ : మన మొదటి తల్లిదండ్రుల్) తా–అట

యేసునాధుని సేవ – యిపుడు మాకబ్బెను – వెఱవము వెఱవము = యేసు = దాసులతో – బొత్తు – భక్తి మా కమరెను – జడియము జడియము ॥యేసు॥

1. లోక జ్ఞానములోని – లోతుఁ దెలిసి మేము – లొంగము లొంగము – యేసు = రాకడకొఱకు సంత – సించి యెల్లప్పు – డుండెద ముండెదము ॥యేసు॥
2. దైవజనుల మని – ధైర్యముతో మేము – పల్కెదము పల్కెదము – పాప = భారమంతయు యేసు – ప్రభున కప్పగించి – బ్రతుకుచు బ్రతుకుచు ॥యేసు॥
3. శుభవర్తమానము – సొంపుగా నరులకుఁ జెప్పెదము జెప్పెదము – లోక = వైభవములను – వాంఛించక యేసుని – పలికెదము పలికెదము ॥యేసు॥